# విద్యతోనే విజ్ఞానం...



- పిల్లలకు విద్యనందించడం తల్లిదండ్రుల బాధ్యత
- విద్యను మించిన సంపద లేదు
- కలాం ఫౌండేషన్ అధ్యక్షులు సర్వర్ అహమ్మద్

3


వాస్తవాలు పలుకు DD9 వార్త

తెలుగు దినపత్రిక

బుధవారం 10-06-2026




# అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు జిల్లా కలెక్టర్

4

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలంలోని కట్కూరు, వీరభద్రునిగుంపు, పట్వారిగూడెం, మద్దులగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు.

అశ్వారావుపేట డిడి 9 వార్త జూన్ 08



3

## పత్తికుంట అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కి వినతి
- వినాయక నిమజ్జనాలకు అనుకూలంగా పత్తికుంటను ఆధునీకరణ చేయాలని
- భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి



3

## చోరీలకు పాల్పడుతున్న యువ దొంగ అరెస్ట్

# ఇసుక కాంట్రాక్టర్ల అక్రమ వసూళ్ళని అరికట్టండి

- **లారీ ఓనర్ల ఆందోళన జి ఎం కు వినతి పత్రం**

**భూపాలపల్లి జూన్ 9 ( డిడి 9 వార్త )**

ఇసుక ర్యాంప్ లలో జిల్లాకో విధంగా కాంట్రాక్టర్లు ఇసుక లారీల దగ్గర వసూలు చేస్తున్నారని అట్టి వసూళ్ళని వెంటనే అరికట్టేందుకు కఠినంగా చర్యలు తీసుకోవాలని పెద్ద అంబర్ పేట లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్రం లోని పలు ఇసుక రీచుల్లో కాంట్రాక్టర్లు అడ్డగోలుగా చేస్తున్న అక్రమ వసూళ్లపై మంగళవారం నాడు టిజి ఎండిసి ఉన్నతధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోడింగ్ ఇతర ఖర్చులు కలిపి 2000 నుండి 2500 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.



జిల్లాల వారీగా ఇసుక ర్యాంపులలో కాంట్రాక్టర్లు ఇసుక లారీల వద్ద అక్రమ వసూళ్లు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో అట్టి అక్రమ వసూళ్లను వెంటనే అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. . లోడింగ్, ఇతర ఖర్చుల పేరుతో ఒక్కో లారీకి 2000 నుండి 2500 వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి అదనపు డబ్బులు వసూలు చేయడం వల్ల లారీ యజమానులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే ఓవర్లోడ్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని, ఓవర్లోడ్‌కు సహకరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ వసూళ్లను అరికట్టి పారదర్శక విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబార్‌పేట ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు మునుకుంట్ల బలరాం గౌడ్, పేదగోని నర్సింహా, స్వామి, శ్రీను, శేఖర్, నర్సింహా, కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లల చదువుకు నాది బాధ్యత.. ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి"

- **జిల్లా విద్యాశాఖ అధికారి :సిద్ధార్థ రెడ్డి పిలుపు**

**గోవిందరావుపేట, జూన్ 9( డిడి 9 వార్త)**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన "బడిబాట" కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఈవో సిద్ధార్థ రెడ్డి స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లి



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, సౌకర్యాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని, ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ములుగు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం ప్రభుత్వ విద్యా వ్యవస్థ నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. "మీ పిల్లల చదువుకు నాది బాధ్యత" అంటూ గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న, ఉపసర్పంచ్ వల్లపు మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, అవార్డు సభ్యులు మాలోత్ శంకర్, తేజావత్ హుని, లిక్కి కుమార స్వామి, కూరాకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవ్‌పల్లి యూపీహెచ్‌సీలో మౌలిక వసతుల కొరత

- **రోగుల అవస్థలు**
- **విద్యుత్,పరిశుభ్రత, ప్రాథమిక సదుపాయాల లేమిపై**
- **బీఆర్ఎస్ నేత ఎస్. వెంకటేష్ ఆగ్రహం**

**రాజేంద్రనగర్ జూన్ 09 డిడి 9 వార్త**

కాటేదాన్ డివిజన్ పరిధిలో ఉన్న మైలార్దేవ్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతుల కొరత కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆసుపత్రిలో



చికిత్స పొందుతున్న రోగులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత లోపించిందని,విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో మండుటెండల్లో వచ్చిన రోగులు,సిబ్బంది తీవ్ర ఉక్కపోతను ఎదుర్కొంటున్నారని వెంకటేష్ పేర్కొన్నారు. ఫ్యాన్లు,తగిన వెలుతురు వంటి కనీస సదుపాయాలు కూడా లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని,రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యేతో పాటు సంబంధిత అధికారులను కోరారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులకు మంచినీళ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్,రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్,మైసిరెడ్డి,అరుణ రెడ్డి, సరిత మహేష్,కొంపల్లి జగదీష్,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయిలో చక్రవర్తి పల్లెకు గుర్తింపు

- **ఎన్ టి ఏ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన హన్విక్**
- **అన్విక్ తో పాటు తల్లిదండ్రులను ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు**

**డీ డీ 9 వార్త, ములుగు :**

అదొక మారుమూల గ్రామం..., రికార్డితే గాని దొక్కాడని గ్రామ ప్రజలు..., అలాంటి గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన ఓ విద్యార్థి జాతీయస్థాయి గుర్తింపు పొందారు. విద్యార్థి సాధించిన ఘనవిజయాన్ని గ్రామ సర్పంచ్ భూక్య రఘు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున సన్మానం చేపట్టడం హర్షనీయం.సందర్భంగా గ్రామ సర్పంచి భూక్యరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తమ పిల్లలకు తల్లిదండ్రులు విద్యాబుద్ధులు నేర్పించినప్పుడే వారికి ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. తమ పిల్లలను చదివించి జాతీయస్థాయిలో గ్రామానికి గుర్తింపు తెచ్చిన కందుకూరి రమేష్ సంధ్యారాణి దంపతుల కృషి అభినందనీయమని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. కందుకూరి హన్విక్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి పేరు కీర్తి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భానోత్ అరుణ, వార్డు సభ్యులు మేక రమేష్, అజ్మీరా కమల, రాజు నాయక్, అజ్మీర రవి గ్రామ పెద్దలు ముసక మళ్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల విముక్తి కోసం బిర్సాముండా చేసిన త్యాగాలు మరువలేనివి

**భద్రాచలం, జూన్ 09 , డిడి9 వార్త**

గిరిజన వీరుడు బిర్సాముండా గిరిజనునల విముక్తి కోసం బ్రిటీషు వారితో పోరాడిన త్యాగాలను ఆదివాసీలు ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటారని భద్రాచలం ఆదివాసీ సమితి నాయకులు, న్యాయవాది పాయం రవివర్మ పేర్కొన్నారు. భద్రాచలంలోని మార్కెట్ సెంటర్లోని ఐటీడీఏ కాంప్లెక్సులో బిర్సాముండా వర్దంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటంకు పూలమాలలు వేసి ఆదివాసీ నాయకులు నివాళ్లర్పించారు . అనంతరం పాయం రవిరవ్మ మాట్లాడుతూ మహా తిరుగుబాటు పేరుతో జార్కండ్ రాష్ట్రంలో ఒరాన్ తెగలను ఏకం చేసి చేసిన ఉద్యమం బ్రిటీషు సామ్రాజ్యాన్ని కదిలించిందన్నారు. అడవులు, నీరు, భూమిపై గిరిజనులకే సర్వ హక్కులు ఉన్నాయని చాటి చెప్పారని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కుల కోసం బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సాముండాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ, కుంజా ధర్మాతో పాటు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.





# నేడు పసరలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక "99"రోజుల గ్రామ సభ

**గోవిందరావుపేట, జూన్ 10(డి డి 9వార్త)**

పసర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నేడు (జూన్ 10) ఉదయం 8 గంటలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామ సభ నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అంశాలపై ఈ గ్రామ సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న ప్రతి కుటుంబం నుంచి సభ్యులు గ్రామ సభకు హాజరై గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికల రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే గ్రామ సభ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# పిడుగు పడి ఆవుదూడ మృతి

**కన్నాయిగూడెం జూన్ 9 (డిడి9 వార్త)**



కన్నాయిగూడెం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గుర్రేవుల గ్రామంలో అంబాల నాగార్జునకు చెందిన ఆవుదూడ ఇటీవల సోమవారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగుపడి 20, వేల రూపాయల విలువగల ఆవుదూడ మృతి చెందింది, నిరుపేద రైతు యజమాని నాగార్జున కుటుంబం చేతికందిన ఆవుదూడ మృతిపట్ల కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆర్థికంగా నష్టపోయామని ప్రభుత్వ అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# అత్తాపూర్‌లో వరుస చోరీలకు పాల్పడుతున్న యువ దొంగ అరెస్ట్

- **రూ.లక్షల విలువైన బంగారం,వెండి ఆభరణాల స్వాధీనం**
- **రాజేంద్రనగర్,అత్తాపూర్ పరిధిలో నాలుగు కేసులు ఛేదన**

**రాజేంద్రనగర్ జూన్ 09 డిడి 9 వార్త**

వరుస దొంగతనాలకు పాల్పడుతూ స్థానికులను తీవ్ర భయభ్రాంతులను గురిచేస్తున్న యువకుడిని అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.సీతారాంబాగ్‌కు చెందిన రిషబ్ శుక్లా(21) అనే యువకుడు రాత్రివేళల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా.అత్తాపూర్‌లోని తేజస్వి నగర్‌తో పాటు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ ఫ్రెండ్స్ కాలనీ,హైదర్‌గూడ ప్రాంతాల్లో జరిగిన చోరీలు,చోరీయత్న ఘటనల్లో తన ప్రమేయాన్ని అంగీకరించాడు.చోరీలకు వెళ్లే ముందు అద్దెకు బాలెనో కారును తీసుకుని రెక్కీ నిర్వహించినట్లు వెల్లడైంది.

నిందితుడి వద్ద నుంచి బంగారు గొలుసు,రెండు బంగారు బ్రేస్‌లెట్లు, లాకెట్ ,ఉంగరాలు, సుమారు 400 గ్రాముల వెండి పాత్రలు,వెండి బిస్కెట్లు తదితర విలువైన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు

అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ కె. నాగేశ్వరరావు తెలిపారు.





# విద్యతోనే విజ్ఞానం...

- **పిల్లలకు విద్యనందించడం తల్లిదండ్రుల బాధ్యత**
- **విద్యను మించిన సంపద లేదు**
- **కలాం ఫౌండేషన్ అధ్యక్షులు సర్వర్ అహమ్మద్**
- **కలాం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల సతేంద్రం**
- **ఆనందపురం సర్పంచ్ భూక్య రఘు**

**ములుగు, జూన్ 9, డీ డీ 9 వార్త :**

తమ పిల్లలకు ఉత్తమ విద్యను అందించడం తల్లిదండ్రుల బాధ్యతగా గుర్తించాలని గ్రామ సర్పంచ్ భూక్యా రఘు అన్నారు. కందుకూరి రమేష్ సంధ్యారాణి దంపతుల కుమారుడు హన్విక్ జాతీయస్థాయి సైనిక స్కూల్లో ప్రవేశం పొందినందుకు ఆనందపురం గ్రామంలో కలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షులు సర్వర్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల సతేంద్రం, సంఘం రాష్ట్ర నాయకులు కొత్త పల్లి ఆనందం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తల్లి దండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిస్తారని, ఉత్తమ భవిష్యత్తును అందించడం బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. కందుకూరి హన్విక్ ఆంధ్ర ప్రదేశ్ విజయవాడలోని నేతాజీ సైనిక్ స్కూల్లో ప్రవేశము పొందడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పలువురు శాలువాలతో విద్యార్థిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముష్మమల్ల సాంబయ్య, వార్డు సభ్యులు, రాజు, సర్పంచి అరుణ, కరోబార్ రమేష్, పాల్గొన్నారు

# పత్తికుంట అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- **జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కి వినతి**
- **వినాయక నిమజ్జనాలకు అనుకూలంగా పత్తికుంటను ఆధునీకరణ చేయాలని**
- **భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి**



**రాజేంద్రనగర్,జూన్ 9 డిడి 9 వార్త**

వినాయక నిమజ్జన కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని పత్తికుంటను అభివృద్ధి చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ సభ్యుడు నారగూడెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పత్తికుంటలో ప్రతి ఏడాది రాజేంద్రనగర్,కిస్మత్‌పూర్, బండ్లగూడ,హైదర్‌గూడ, అత్తాపూర్,కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, చంద్రాయణగుట్ట,కార్వాన్, లంగర్‌హౌస్‌తో పాటు మొయినాబాద్,శంకర్‌పల్లి మండలాల పరిధి నుంచి దాదాపు 20 వేల వరకు వినాయక విగ్రహాల నిమజ్జనం జరుగుతుందని వివరించారు.

విగ్రహాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం కుంటలో నిమజ్జనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పూర్తిగా నిమజ్జనం కాకుండా విగ్రహాలు పైకి తేలుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కుంటను 150 అడుగుల పొడవు,50 అడుగుల వెడల్పు,20 అడుగుల లోతుతో ప్రత్యేక గుంత తవ్వించి,మూడు క్రేన్లు పనిచేసే విధంగా రిటైనింగ్ వాల్,ప్లాట్‌ఫామ్ నిర్మించాలని కోరారు.వినతి పత్రం స్వీకరించిన అనంతరం జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు సూపరింటెండింగ్ ఇంజనీర్ నరేందర్ గౌడ్,డీఈ యాదయ్య,ఏఈ నర్సింహమూర్తి,వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌లతో కలిసి పత్తికుంటను పరిశీలించారు. పొన్నమోని మల్లేష్ యాదవ్,డొప్ప సత్యనారాయణ ముదిరాజ్, సాబాధ విజయ్ కుమార్, విక్రమ్ చారి,సాయితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- **భవిష్యత్తు అంతా గులాబీ మయమే**
- **భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్**

**భద్రాచలం, జూన్ 9 , డిడి9 వార్త**

రాష్ట్రంలో ప్రభుత్వ పాలనపై ప్రజలు విసుగు చెందారని, భవిష్యత్తు అంతా రాష్ట్రంలో గులాబిమయం కానుందని , పార్టీని నిర్మాణ పరంగా ముందుకు తీసుకుపోయి భవిష్యత్తుకు బాటలు వేయాలని భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని, భద్రాచలంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో నిజమైన పేదలకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. ప్రజా సమస్యలపై ప్రతి వార్డులో కమిటీ వేసి పోరాటానికి ముందుకు రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి ప్రతి వార్డులో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు.



గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ, సీనియల్ నాయకులు కోటగిరి ప్రభోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, అకోజు సునీల్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, ఉతా రమేష్, రేపాక పూర్ణచంద్రరావు, గోసుల శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం మంత్రి పొంగులేటి

- **పేదల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..**
- **పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో పర్యటన వివరాలు..**

**అశ్వరావుపేట:జూన్ 09(డిడి 9 వార్త)**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలంలోని కట్కూరు, వీరభద్రునిగుంపు, పట్వారిగూడెం, మద్దులగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. పట్వారిగూడెం గ్రామంలో రాజుపల్లి గ్రామానికి చెందిన 38 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం రూ.2.22 కోట్ల వ్యయంతో పట్వారిగూడెం ఆర్&బీ రోడ్డు నుండి పాకలగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.1.93 కోట్లతో మొద్దులగూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి రెడ్డాలపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మామిళ్ల వారిగూడెం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కేవలం తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు . అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 4,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తున్నామని మంత్రి అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 99 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతాలైన పూసుకుంటలో , కొండ రెడ్లు, గుత్తి కోయలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, ఏటీసి కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో స్థల సమస్య ఉన్నప్పటికీ ఐదు ఎకరాల్లో గ్రౌండ్ ప్లస్ త్రీ విధానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి స్థలం లేని పేదలకు అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించనున్నాయని తెలిపారు. అత్యాధునిక తరగతి గదులు, హాస్టళ్లు, క్రీడా ప్రాంగణాలు, లైబ్రరీలు, ఇతర సౌకర్యాలతో ఈ పాఠశాలలు నిర్మించబడుతున్నాయని చెప్పారు. ఈ పాఠశాలలు అందుబాటులోకి వస్తే ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటకు మడమ తిప్పకుండ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 129 ఎకరాల్లో కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వం చొరవ తో 911 సర్వే నంబర్ పరిధిలో సర్వే పూర్తి అయిందని , 152 సర్వే నంబర్ పరిధిలో జాయింట్ సర్వే నిర్వహించాలని మంత్రిని కోరారు . దొంతికుంట చెరువు ఆధునికీకరణకు రూ.5.70 కోట్లతో పనులు చేపడుతున్నామని, పూసుకుంట వంటి గిరిజన ప్రాంతాల్లో 100 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు . జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, క్రీడా ప్రాంగణాలు, హాస్టల్ వసతులు, కిచెన్, డైనింగ్ హాల్, లైబ్రరీ వంటి అన్ని సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అన్ని శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అశ్వారావుపేట నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, అశ్వరావుపేట మునిసిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్,ప్రజాప్రతినిధులు, నిర్మాణ శాఖ పి డి సావేరామ్,జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పసరలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీధి నాటక ఆటపాట కార్యక్రమం

- **సీపీఎం మండల కార్యదర్శి :సోమ మల్లారెడ్డి**

**గోవిందరావుపేట, జూన్ 9(డిడి 9వార్త)**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో వీర తెలంగాణ పోరాట వీధి నాటక ఆటపాట కార్యక్రమాన్ని మండలంలోని పసర రామాలయం వద్ద బుధవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం గోవిందరావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భువనగిరి ప్రజానాట్యమండలి కళాకారులు తమ నృత్య, నాటక కళారూపాల ద్వారా తెలంగాణ వీర సాయుధ పోరాట గాథను కళ్లకు కట్టినట్లు ప్రజల ముందుకు తీసుకువస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి బి. రెడ్డి సాంబశివ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు హాజరుకానున్నట్లు తెలిపారు. కవులు, కళాకారు



లు, విద్యార్థులు, మేధావులు, రైతులు, మహిళలు, కార్మికులు తదితర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను తెలుసుకుని ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కందుకూరి పుత్రోత్సాహము...

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం చక్రవర్తి పల్లె గ్రామానికి చెందిన హన్విక్ జాతీయ స్థాయిలో సైనిక్ స్కూల్లో ప్రవేశ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి అడ్మిషన్ పొందిన నేపథ్యంలో తల్లిదండ్రులు కందుకూరి రమేష్‌సంధ్యారాణి దంపతుల్లో ఆనందం వెల్లివిరిసింది. మారుమూల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టిన హన్విక్ జాతీయస్థాయిలో ప్రతిభ చాటుకుని గుర్తింపు తీసుకురావడం ఆ కుటుంబానికే గర్వకారణంగా




ఉంది. నిరుపేద కుటుంబానికి చెందిన కందుకూరి రమేష్ సంధ్యారాణి దంపతులు గ్రామంలో ప్రతి ఒక్కరు నోట్లో నాలుకలా ఉంటూ.., మర్యాదకు క్రమశిక్షణకు మారుపేరుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో తన కుమారుడు నేతాజీ సైనిక్ స్కూల్లో సీటు సంపాదించడం తమకెంతో గర్వకారణంగా ఉందని రమేష్ దంపతులు తెలిపారు. గోవిందరావుపేట మండలం పసర పట్టణానికి చెందిన సిద్ధార్థ పాఠశాల యాజమాన్యానికి, లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన అమరావతి పాఠశాల యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వెంకటాపూర్ ఎంఈఓ సూచనకు సర్పంచి స్పందన

- ప్రభుత్వ పాఠశాలను కాపాడుకుంటాం
- చక్రవర్తి పల్లె సర్పంచ్ భూక్య రఘు



**డీ డీ 9 వార్త, ములుగు :**

తమ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కాపాడుకుంటామని చక్రవర్తి పల్లె గ్రామ సర్పంచ్ భూక్యారఘు అన్నారు. గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన నేపథ్యంలో డిడి 9 వార్త అతన్ని పలకరించడం జరిగింది. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పునరుద్ధరించాలని కోరగా ఆయన స్పందించారు. తాను సర్పంచిగా ఎన్నికవ్వడం తన అదృష్టంగా భావిస్తున్నానని గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాల విద్యను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెండు రోజుల క్రితం ఇదే విషయాన్ని తనతో ప్రస్తావించారని, చాలా పునరుద్ధరణ తన ప్రథమ కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామస్తుల ఉద్దేశించి సర్పంచి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన కోరారు. పిల్లలను ప్రైవేటు దిశగా కాకుండా ప్రభుత్వ పాఠశాలల దిశగా మళ్ళించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఐటిఐ లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు..

- ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు.



**మణుగూరు.జూన్ 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరు. ప్రభుత్వ ఐటిఐ లోని ప్రవేశాల కోసం మొదటి విడత ప్రవేశాల గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ ఐటిఐ కృష్ణ సాగర్ / మణుగూరు ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటిఐ / ఏటీసీలలో మొదటి విడత ప్రవేశాల కోసం ఈనెల 8 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగిందనీ, అయితే ఈ దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గం పరిధిలోని కృష్ణసాగర్ /మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ఏటీసీలలో ఉన్న కోర్సులకు ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కృష్ణ సాగర్ ఐటిఐ లోని ఎలక్ట్రిషన్ కోర్స్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ఎలక్ట్రిషన్,ఫిట్టర్, డీజిల్ మెకానిక్ కోర్సుల్లో ప్రవేశాలు కోరుతున్నట్లు తెలిపారు. కృష్ణ సాగర్ / మణుగూరు ఏటీసీలలో సి ఏన్ సి, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, వర్చువల్ ఎనాలసిస్ డిజైనర్ అండ్ ఫినేట్ ఎలిమెంట్ మెథడ్ కోర్సులలో ప్రదేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 30లోగా ఆన్లైన్లో తమ దరఖాస్తులను అందజేయవలెనని తెలిపారు. పూర్తి వివరాల కోసం, ఆన్లైన్ దరఖాస్తుల కోసం నేరుగా ప్రభుత్వ ఐటిఐ కృష్ణసాగర్, మణుగూరు లలో సంప్రదించాలన్నారు. కృష్ణసాగర్ ఐటిఐ కోసం 6305949086, 9866463716, నెంబర్ లకు,మణుగూరు ఐటిఐ కోసం 9848853255, 9492959511 నెంబర్ లకు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు

# పీవీ కాలనీ రహదారి వెంబడి ఆవుల పోట్లాటలో సింగరేణి ఆపరేటర్ చింతల శ్రీనివాస్ తల్లి మృతి

- కాలనీ ఏరియాలో తిరుగుతున్న ఆవుల వల్ల మరో ప్రమాదం జరుగుక ముందే తగు చర్యలు చేపట్టాలని..
- మండల పంచాయతీ అధికారిని, కూనవరం పంచాయతీ సెక్రటరీని కోరిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి..

**మణుగూరు.జూన్ 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు సింగరేణి కూనవరం గ్రామ పంచాయతీ నిర్వాహకుల అశ్రద్ధ వల్లనే సింగరేణి కార్మికుడి తల్లి మంగళవారం ఉదయం మృతి చెందింది అని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆరోపించారు.

మణుగూరు సింగరేణి ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 ఏ రిలే లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న చింతల



శ్రీనివాస్ తల్లి చింతల ఎల్లమ్మ (80) తన స్వస్థలమైన ఇల్లందు ఏరియా కు వెళ్ళేందుకు తన కుమారుడి క్వార్టర్ నుంచి తెల్లవారు జామున ఏలూరు బస్ కోసం బస్ స్టాప్ దగ్గరికి వెళ్తుండగా కాలనీ రహదారిపై ఉన్న ఆవులు,ఎద్దులు ఒకదానిపై ఒకటి పోట్లాడుకుంటూ ఎదురుగా వస్తున్న ఎల్లమ్మ మీదకు వెళ్లి వాటి కొమ్ములతో ఆమె పై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమైన అంశం అని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇన్ చార్జి ఎంపిడిఓ, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు ను, కూనవరం గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డిని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు స్వయంగా కలసి తెలియపరిచారు. ప్రమాద ఘటన ను వివరించారు. బాంబే కాలనీ, సంత ఏరియా, సింగరేణి పాఠశాల మరియు కమ్యూనిటీ హాల్ ఏరియాల క్వార్టర్ ల మధ్య, రహదారిపై విచ్చలవిడిగా ఆవులు తిరుగుతున్నాయని వాటి వల్ల కార్మిక కుటుంబాలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని పరిష్కార మార్గం చూపాలని గతంలో సంబంధిత కూనవరం గ్రామ పంచాయతీ సెక్రటరీ కి పలుమార్లు స్వయంగా కలసి వినతి పత్రం రూపంలో పొందుపరచి అందించినప్పటికీ నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఆవుల సంతతి పెరిగి నేడు కార్మికుడి తల్లి విలువైన ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఆయన తెలిపారు. కూనవరం గ్రామ పంచాయతీ పరిధిలో వెంటనే బందెలదొడ్డి నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. చిన్నారులు, మహిళలు కాలనీ ఏరియాలలో బయటికి రావాలంటే ఆవుల పోట్లాట వల్ల జంకుతూ భయం వ్యక్తం చేస్తున్నారని, నేడు జరిగిన ప్రమాదం కార్మిక కుటుంబాల్లో మరింత భయం చోటుచేసుకుందని ఆయన తెలియచేశారు. సెకండ్, నైట్ షిఫ్ట్ కార్మికులు విధుల రాకపోకలు సాగించే క్రమంలో రహదారికి అడ్డుగా ఆవులు చేరి కార్మికులు అనేక మంది గాయాల పాలైన సందర్భాలను వివరించారు. ఆవుల పోట్లాట వల్ల మరో ప్రాణ నష్టం జరుగక ముందే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియచేశారు. టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి పై వారు సానుకూలంగా స్పందించినట్టు ఆయన తెలిపారు. రహదారిపై ఆవుల నియంత్రణకు తగు చర్యలు చేపడతామని మండల పంచాయతీ అధికారి(MPO) వెంకటేశ్వర రావు హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

# బడిబాటలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

- ప్రభుత్వ పాఠశాల గొప్పదనం వివరించిన హెడ్మాస్టర్ ప్రసాద్, టీచర్ అనిత

**బోనకల్,జూన్09,(డీడీ9 వార్త):**

బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, వార్డు సభ్యులు విజ్ఞప్తి చేశారు. 22 మంది విద్యార్థులు ఈ ఏడాది ప్రైవేటు స్కూల్ మానేసి ప్రభుత్వ పాఠశాలలో చేరతామని హామీ ఇచ్చారు. బుధవారం కూడా మిగిలిన పేరెంట్స్ ను కలవాలని నిర్ణయించారు.చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ముదిగొండ కృష్ణ ప్రసాద్, టీచర్ దుండేటి అనిత లు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను పేరెంట్స్ కి వివరించారు. ప్రస్తుతం 38 మంది మాత్రమే విద్యార్థులు ఉన్నారనీ, మండలంలో తమ స్కూల్ అన్నింటా మెరుగ్గా ఉందన్నారు. బిల్డింగ్స్, ఆట వస్తువులు, విశాలమైన ప్లే గ్రౌండ్, ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నుంచి చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం అవుతోంది. ఒక టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టీచర్ కి ఇంటర్మీడియట్, ఆయాకు పదో తరగతి విద్యార్హతలు కాగా మండల విద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాఠ్య పుస్తకాలు, భోజనం లతో పాటు ఈ ఏడాది నుంచి ఉచితంగా బ్రేక్ ఫాస్ట్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎడ్యుకేషన్ కిట్, యూనిఫారం, షూ, టై అందిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే సమగ్రంగా మనో వికాసం కలిగి ఉంటున్నారని ఋజువౌతోంది. ఈ ఏడాది మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే మంచి ఫలితాలు సాధించిన విషయాన్ని పేరెంట్స్ కు గుర్తు చేశారు. విద్యార్థులకు న్యాయం జరగకపోతే ప్రతి నెలా జరిగే పేరెంట్స్టీచర్స్ మీటింగ్ (పి.టి.ఎం) లో ప్రశ్నించే అవకాశం, అధికారం పేరెంట్స్ కి ఉందన్నారు. అన్ని అంశాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారనీ ప్రైవేటు స్కూల్ లో ఎవరు, ఎలా బోధన చేస్తున్నారో కూడా పేరెంట్స్ గమనించాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బండి జయమ్మ, జెడ్.పి.హెచ్.ఎస్ చిరునోముల ఉపాధ్యాయులు షేక్ ముంతాజ్, కె. వెంకటేశ్వర్లు, ఎం.తిరుపతిరావులతో పాటు క్రై సంస్థ బాధ్యులు అరుణ, వార్డు సభ్యులు బోయినపల్లి లక్ష్మి, కొండేటి అప్పారావు, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు ఆవుల నాగేశ్వరరావు, తన్నీరు హనుమంతరావు, మల్టీ పర్పస్ వర్కర్స్ బోయన సుధాకర్, దరిశ రాము తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు హన్వీక్ ను ఆదర్శంగా తీసుకోవాలి

- కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్వర్ అహమ్మద్, పెండ్యాల సలేంద్రం





**డీ డీ 9 వార్త, ములుగు :**

విద్యార్థులు హన్వీక్ ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి సర్వర్ అహ్మద్, పెండ్యాల సలీంద్రములు అన్నారు. వెంకటాపూర్ మండలం చక్రవర్తి పల్లెలో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన హన్వీక్ అభినందన సభలో వారు పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే చదువుతున్న విద్యార్థుల్లో విజ్ఞానము, సృజనాత్మకత ఉంటుందని, తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు ఉత్తమ విద్యను అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని వారు తెలిపారు. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి పర్యవేక్షణలో అకాడమిక్ మానిటరింగ్ టీం, జిల్లాలోని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన చేయడంలో నిబద్ధతతో ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు కొత్తపల్లి ఆనందం, సర్పంచి భూక్య రఘు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# ఏజెన్సీ చెరువులపై సీతక్క ప్రత్యేకదృష్టి...!!

- తాడ్వాయి మండలంలో 6చెరువుల మరమ్మత్తు
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరి
- ఈ మండలంలో వ్యవసాయంపై రైతులు ఆధార పడును
- అభివృద్ధిని చేసెధి మంత్రిసీతక్క మాత్రమె
- కాంగ్రేసు తాడ్వాయి మండలకమిటి ప్రసిడెంట్ బొల్లె దెవెందర్ వెల్లడి
- కాంగ్రేసు పార్టీ జిల్లాసీనియర్ నాయకులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు కాంగ్రేసు మండల కమిటి

**ఏటూరునాగారం క్రైం**
**డి డి 9 -వార్త జూన్ 09**

ఏజెన్సీలోని చెరువుల అభివృద్ధికి మంత్రి సీతక్క ప్రత్యేక చర్యలు చేపట్టారు.ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలానికె ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చారు చాలాకాలంగా చెరువులు,కుంటల తూములు, మత్తళ్లు, కట్టలు కాలువలు మరమ్మత్తులు లేక కుంటల్లొ వర్షంనీరు నిలువక రైతుల భూములు సాగుకోల్పోతున్నవి ఈవిషయంపై మంత్రి శ్రద్ధ పెట్టి అందుకు కావలసిన ఎస్టిమేషన్లను సంబంధిత అధికారుల ద్వార ప్రభుత్వానికి పంపించాలని ఆధేశించారు.ఈ క్రమంలొ తాడ్వాయి మండలంలొ ఏడు కుంటలు, చెరువుల మరమ్మత్తు పనులకు సంబంధిత శాఖద్వార నిధులను మంజూరి చేయించుటకు చర్యలు చేపట్టారు. సీతక్క కృషి పట్టుదలనె ఇందుకు ముఖ్యకారణం, ఎన్నడులెని విధంగా కుంటలు,చెరువుల అభివృద్ధికి నిధులు రావడం అన్నివర్గాల ప్రజలు రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

**సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రేసు కమిటి.....**

తాడ్వాయి మండలంలొని గ్రామాలలొ ఉన్నటువంటి చెరువులు కుంటల అభివృద్ధికి చర్యలు చేపట్టారు అందుకు మంత్రి సీతక్కకు కాంగ్రేసు మండల కమిటి కృతజ్ఞతలు తెలిపారు. ప్రసిడెంట్ బొల్లు దేవెందర్ ఈ సందర్భంగ మాట్లాడుతు గ్రామాల అభివృద్ధికి

సీతక్క ప్రత్యేక చొరవచూపారని తెలిపారు ఎనిమిది గ్రామాలలొ చెరువులు కుంటలకు తూములు షట్టర్లు మత్తళ్లు,కాలువలు మరమ్మత్తులు చేసెందుకు వీలగ పనులుకూడ ప్రారంభించుకోవచ్చని అధికారులు వెల్లడించినట్లు సమాచారం. చెరువులకు ఇక డొకాలేదని వర్షంనీరు బయటకు పోకుండా ఉంటుంది పంటలు బాగాపండుతాయి, అన్ని భూములకు సాగునీరు అందుతుందన్నారు. నర్సింగాపురం,కామారం, బీరెల్లి, ఎల్లాపురం ఇంకా కొన్నిగ్రామాలలొ భూములకు సంవృద్ధిగ చెరువుల నీరు చేరనుంది.

**మండల కమిటి సమావేశం.....**

మండలకేంద్రంలొ కాంగ్రేసు పార్టి మండల కమిటి సమావేశంలొ జిల్లా నాయకులు ఇర్పసునీల్ దొర,జాలపు అనంతరెడ్డి,అర్రెం లచ్చుపటెల్,పీరీలవెంకన్న,మండలనాయలు పులిసంపత్,పాకసాంబయ్య,సిద్దిరెడ్డి, పాక రాజెందర్,రంగనబొయిన జగదీష్, భూషబొయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై కార్యదర్శులకు నిర్లక్షం,,?!!

- మండల భివృద్ధి అధికారులు సైతం పట్టింపు లేనట్లు
- గ్రామాల్లొని సమస్యలను కార్యదర్శులు గాలికోదిలె
- ఉపాది కూలీలను పట్టించుకొని పంచాయితీ సెక్రెటరీలు
- నిర్లక్షంగా ఉన్నవారిపై జిల్లాధికారుల చర్యలేవి

**ఏటూరు నాగారం క్రైం డి డి 09 వార్త జూన్ 09**

గ్రామాలలొ సమస్యలతొ ప్రజలు సతమతం అవుతున్నారు రోడ్లపక్కన చెత్త,చెదారం సైడుకాలువల్లొ మురికి నీల్లు నిలువచేరి దుర్వాసన వస్తుంది,దోమలు పెరిగి జ్వారాలు వచ్చెసూచనలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తగ చర్యలు చేపట్టక పోవడం కార్యదర్సులు పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారు.అంతెకాకుండా గ్రామంలోకివస్తె ఇలా పంచాయితీ అఫీసుకు రావడం అలావెల్లడమె కాని గ్రామంలొని వార్డుల్లొ ఏసమస్యలు ఉన్నవి ప్రజలు, గర్బిణిమహిళలు, యువకులు ఏవిధంగక ఉన్నరు పలుకరిద్దామనెది లేకుండ పోయిందనె విమర్సలు ఉన్నాయి ఉపాది పనులకు పోయిన కూలీల ఆరోగ్యం ఏవిధంగాఉంది, వడదెబ్బకు ఎవరైన గురైనారా? అనేది కార్యదర్సులు చూడటంలేదు సందర్సించడంలేదు, గ్రామాలకు వెల్లి మద్యాహ్నాంకు తిరిగి మండలాఫీసుకు చేరుకుంటున్నారు గ్రామాలలొ ఏమైన సమస్యలు ఉన్నాయ సమాచారం ఏముందని ప్రశ్నించిన అధికారులేరి,ఎంపిడిఒ, ఎంపిఒ గాని మండల స్పెషల్ అధికారులు కార్యదర్సులను అడిగితె ఏం జవాబు ఇచ్చునొ అప్పుడు తెలుస్తుంది.ప్రజాసమస్యలపై వీల్లపని ఎవిధంగా ఉందొ తెలుస్తుందని అంటున్నారు ప్రజలు.



# సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన భద్రాచలం గ్రామపంచాయతీ పాలకమండలి

**భద్రాచలం , జూన్ 09 డిడి9 వార్త**

సామాజిక మాద్యమల్లో మా అనుమతి లేకుండా ఫోటోలు పెట్టి, మా పాలకమండలి 6 నెలల పరిపాలనపై దుష్ప్రచారం చేస్తూ, అభ్యంతరకరమైన కామెంట్లు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భద్రాచలం గ్రామపంచాయతీ పాలకమండలి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులుగా తమకు గౌరవ మర్యాదులన్నాయని, కాని గత కొన్ని రోజులుగా ఓ సామాజిక మాద్య ప్లాట్ఫాంలో మా అనుమతి లేకుండా మా ఫోటోలను పోస్ట్ చేశారు. గడిచిన ఆరు నెలల పరిపాలనపై ఓటింగ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించేలా, మహిళా వార్డు సభ్యురాలి వ్యక్తిగత విషయాలు కూడా పోస్ట్ చేసే డిలీట్ చేయటం జరిగిందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మా రాజకీయ ప్రతిష్టకు భంగం కలిగించేలా అందులో పోస్టులు పెట్టారని, అంతేకాకుండా ఆ పోస్ట్ కింద కొంతమంది వ్యక్తులు మమ్మల్ని వ్యక్తిగతంగా దూషిస్తూ, అత్యంత అభ్యంతరకరమైన కామెంట్లు పెడుతున్నారన్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



# బయోచార్‌తో నేల భవిష్యత్తు భద్రం:డాక్టర్ డి. రాజిరెడ్డి

- పంటల దిగుబడి పెంపుతో పాటు వాతావరణ మార్పుల ప్రభావం తగ్గింపులో కీలక పాత్ర

**రాజేంద్రనగర్,జూన్ 09 డీడీ 9 వార్త**

పంటల అవశేషాలతో తయారుచేసే బయోచార్ నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పంటల దిగుబడులను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి అన్నారు.రాజేంద్రనగర్‌లోని ఉద్యాన కళాశాల పూల పరిశోధన కేంద్రంలో నిర్వహించిన బయోచార్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. బయోచార్ వినియోగం వల్ల నేల సారం, నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు కార్బన్ నిల్వకు దోహదపడుతుందని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి,క్లైమేట్‌స్మార్ట్ సాగుకు బయోచార్ ప్రధాన సాధనంగా మారనుందని పేర్కొన్నారు.రైతులు, శాస్త్రవేత్తలు,విద్యార్థులు బయోచార్ ఆధారిత సాంకేతికతలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డాక్టర్ ఆరిఫ్ ఖాన్,డాక్టర్ జ్యోతి,డాక్టర్ అనితకుమారి, డాక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
బుధవారం
10-06-2026

# మక్కపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి



**బోనకల్,జూన్09,(డీడీ9 వార్త):**

వత్సవాయి మండలం మక్కపేట సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన గొర్రెముచ్చు ప్రమీల(45) అనే మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బంధువుల ఇంటికి వెళుతున్న క్రమంలో ఓ ద్విచక్ర వాహనదారున్ని లఫ్ట్ అడిగి వెళుతుంది,లారీని తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ప్రమీల ఒకసారిగా జారి లారీ చక్రాల కింద పడిపోవడం జరిగింది.ఈ ప్రమాదంలో ప్రమీల అక్కడికక్కడే మృతి చెందింది,స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు,ప్రమీల భర్త అనారోగ్యంతో మృతిచెందగా తన ఇద్దరు పిల్లలతో ప్రమీల జీవనం కొనసాగిస్తుంది. తమ తల్లి రోడ్డు ప్రమాదాల మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

లారీ డ్రైవర్ హుటాహుటిన పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు సమాచారం,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని పోలీస్ అధికారులు తెలిపారు.



# జగ్గయ్యపేట శాసనసభ్యులు తాతయ్య కి టీడీపీ నాయకుల ఘన సన్మానం

**బోనకల్,జూన్09,(డీడీ9 వార్త):**

జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులుగా, పబ్లిక్ ఎకౌంట్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య ) ను మంగళవారం జగ్గయ్యపేట లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. సన్మానించిన వారిలో బోనకల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ,తెలుగు యువత జిల్లా మాజీ కార్యదర్శి మైనేని రవి కుమార్,మండల నాయకులు మంద సురేందర్, ఐటీడీపీ నాయకులు షేక్ బాజీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో పాడీ గేదె మృతి

**డీ డీ 9 వార్త, ములుగు :**



ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. గ్రామానికి చెందిన పెద్దపెల్లి జంపయ్య కు చెందిన పాడి గేదె రాత్రి పూట తిరుగుతున్న క్రమంలో తెగిపడ్డ కరెంటు వైర్లకు తాకి అక్కడికక్కడే మృతి చెందింది. వాడికి ఏదో విలువ సుమారు రూపాయలు ఒక లక్ష పైనే ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు. తమకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

- **జిల్లా కలెక్టర్ బి హేమంత్ సహదేవరావు**





**డీ డీ 9 వార్త, ములుగు :**

జూన్ 9 మంగళవారం రోజు ములుగు జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖకు సహకరించవలసినటువంటి ఇతర శాఖల అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచడంపై జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ సిద్ధార్థ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించబడిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ బి హేమంత్ సహదేవరావు గారు హాజరు కావడం జరిగింది. సమీక్షలో భాగంగా గత విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పలితాలలో ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలవడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డిని మరియు జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ గారు అభినందించడం జరిగింది.

అనంతరం కలెక్టర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ఈ విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం విద్యార్థుల నమోదు పెంచడానికి ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా కృషి చేయాలని అన్నారు. మరియు ఏటూరు నాగారం మండలంలోని యుపిఎస్ చిన్న బోయినపల్లి పాఠశాలలో స్థానిక సర్పంచ్ నల్లబోయిన నాగార్జున మరియు యువశక్తి యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు దూపటి సతీష్ సంయుక్త కార్యాచరణతో గ్రామంలోని విద్యార్థులందరూ సుమారు 130 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అభినందనీయమని, ఈ కార్యక్రమానికి పూనుకున్న సర్పంచ్ నల్లబోయిన నాగార్జున మరియు యువశక్తి యూత్ సభ్యులు దూపటి సతీష్ ని కలెక్టర్ గారు శాలువాతో సన్మానించడం జరిగింది. ఇదే స్ఫూర్తితో అన్ని గ్రామాలలో ప్రధానోపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు యూత్ ఆర్గనైజేషన్ విద్యాభిమానుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు పెంచి బలోపేతం చేయాలని వారు కోరారు. మరియు చిన్న బోయినపల్లిలో యూత్ సభ్యులు సతీష్ గారు ఏర్పాటుచేసిన లైబ్రరీ గురించి తెలుసుకొని వారిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా సర్పంచుల సహకారంతో ప్రతి మండలంలో కనీసం రెండు గ్రంథాలయాలను ఏర్పాటు చేయడానికి మండల విద్యాశాఖ అధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

మరియు విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు అందరూ కూడా ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ను విధిగా అమలు చేస్తూ సమయపాలన పాటించాలని వారు అన్నారు. ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాఠశాల పని వేళలలో శక్తి వంచన లేకుండా కృషి చేయడం వల్ల అన్ని అంశాలలో విద్యాశాఖ మెరుగుపడుతుందని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చు అని వారు అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతినెల కనీసం 12 పాఠశాలలను మరియు మండల విద్యాశాఖ అధికారులు 16 పాఠశాలలను విధిగా సందర్శించాలని విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అన్ని తరగతులతో పాటు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ మరియు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని వారు అన్నారు. జిల్లాలో ఎంపిక చేయబడిన పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ఈ విద్యా సంవత్సరం ప్రారంభించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో తగిన ప్రచారం నిర్వహించి విద్యార్థుల నమోదు అధికంగా ఉండేలా కృషి చేయాలని ఎంఈఓ లని కోరారు. ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధులు మరియు యూత్ నాయకులను సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలను ప్రత్యేకతలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ అడ్మిషన్లు పెంచాలని వచ్చేవారం బడిబాట అడ్మిషన్ల నమోదుపై నిర్వహించే సమీక్ష సమావేశం యందు పూర్తి వివరాలతో రావాలని కలెక్టర్ గారు తెలిపారు. మరియు జూన్ 15 పాఠశాలలో పున ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో పాఠశాలలను శుభ్రపరచుకొని పండుగ వాతావరణం లో పాఠశాలలను పునః ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులను మరియు విద్యాశాఖ అధికారులను ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటుగా విద్యాశాఖ సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, రజిత, సాంబయ్య లతో పాటుగా జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది .

# లో వోల్టేజ్ సమస్యలకు చెక్: కడియం శ్రీహరి

**జనగామ జూన్ 9(డిడి 9వార్త ) బ్యూరో**

రూ.60.62 కోట్లతో 7 విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో రైతులకు, ప్రజలకు ప్రయోజనం: కడియం శ్రీహరి స్టేషన ఘనపూర్ నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతానికి రూ.60.62 కోట్ల వ్యయంతో చేపట్టిన ఏడు విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క చేత మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. వేలేరు మండలం పీచరలో రూ.43.92 కోట్లతో నిర్మించిన 132/33 కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు కొండాపూర్, సాగరం, కుర్చపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్లను ప్రారంభించారు. అలాగే పల్లగుట్ట, లింగంపల్లి, నష్కల్ ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సబ్‌స్టేషన్ల నిర్మాణంతో లో వోల్టేజ్ సమస్యలు తగ్గి వ్యవసాయ, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు, ఉచిత విద్యుత్‌తో లక్ష ఎకరాలు సాగులోకి వచ్చాయని, ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక వరి ధాన్యం దిగుబడి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నమోదవుతోందన్నారు. రఘునాథపల్లి 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను 220/132 కేవీగా అప్‌గ్రేడ్ చేయాలని, ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్ల షిఫ్టింగ్‌కు నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను గతంలో మాదిరిగానే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 107 స్వయం సహాయక సంఘాలకు రూ.3.07 కోట్ల స్త్రీనిధి రుణాలు, 407 సంఘాలకు రూ.32.89 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను పంపిణీ చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.







# రోడ్డు విస్తరణ - సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు

**మణుగూరు.జూన్ 9 (డి డి 9వార్త)**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో మణుగూరు బస్ డిపో సమీపం నుండి కూనవరం వరకు చేపట్టిన రహదారి విస్తరణ (రోడ్డు వైడెనింగ్) మరియు ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు ప్రాంత రూపురేఖలను మార్చనున్నాయి.



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అభివృద్ధిని కార్యరూపంలో చూపిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో సమితి సింగారం ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ఈ పనులు కేవలం రహదారి నిర్మాణానికే పరిమితం కాకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టబడుతున్నాయి.పనులు పూర్తయిన అనంతరం సమితి సింగారం మరియు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానుండగా, వ్యాపార, రవాణా రంగాలకు కూడా కొత్త ఊపు రానుంది. రాత్రి వేళల్లో ప్రయాణించే ప్రజలకు ఆధునిక సెంట్రల్ లైటింగ్ ద్వారా భద్రత మరింత పెరగనుంది.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తమ ప్రధాన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకుడు తమకు లభించడం అదృష్టమని కొనియాడారు.

అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు ఆదేశాల మేరకు కొనసాగుతున్న అభివృద్ధి పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అత్యుత్తమ ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సూచించారు.

అభివృద్ధి - సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాలకు పట్టణ స్థాయి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మాదాడి రాజేష్, రహీం పాషా, కోలపిన్ని మానస, కృష్ణవేణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ రెడ్డి, జీవి, యాకుబ్ అలీ, కొమరం రామ్మూర్తి, సాంబశివ రావు, కుమార్, చలపతి రావు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ

- **కార్యక్రమానికి ఆహ్వానం పలికిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: విజయ్ నాయుడు**
- **గిరిజన వీరుడు కొమరం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**చర్ల, జూన్ 9 (డిడి 9 వార్త)**

జల్, జంగల్, జమీన్ నినాదంతో గిరిజనుల హక్కులకై పోరాడిన పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం మంగళవారం కేశవపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు చర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు ఎమ్మెల్యేకు శాలువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం తెలిపారు. అనంతరం కొమురం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నిజాం రాజుల నిరంకుశ పాలనను వ్యతిరేకించిన గిరిజన బిడ్డ కొమరం భీమ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కొమరం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి

- **తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి: తీగల సాగర్**

**గోవిందరావుపేట, జూన్ 9(డిడి9వార్త)**



మండలంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా లేవని ఆయన అన్నారు. గతంలో మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2,400 మద్దతు ధర ఉండగా, ఈ ఏడాది కేవలం రూ.10 మాత్రమే పెంచడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. భారత్-అమెరికా ఒప్పందాల నేపథ్యంలో విదేశాల నుంచి మొక్కజొన్న దిగుమతులకు అనుమతిస్తూ, దేశీయ రైతులకు సరైన ధరలు కల్పించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు.

ఒకవైపు కాంప్లెక్స్ ఎరువులపై సబ్సిడీలు తగ్గిస్తూ రైతులపై అదనపు భారం మోపుతున్నారని, మరోవైపు పంటల మద్దతు ధరలను ఖర్చులకు అనుగుణంగా పెంచడం లేదని పేర్కొన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి విధానం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూ భారతి ద్వారా రైతులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ లక్షలాది మంది సాదా బైనమా దరఖాస్తుదారులకు పట్టాలు అందలేదని అన్నారు.

ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో రైతులు భూ హక్కులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతులకు కనీసం మీ సేవ పహాణి నకళ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే 2025లో వడగండ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, ఎండి యాకూబ్, సురేష్, ఊకే నాగేశ్వరరావు, జన్న ఎల్లయ్య, ఖ్యాతం సూర్యనారాయణ, ఐలయ్య, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హరికృష్ణ ముదిరాజ్ మృతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

- **నిందితులపై హత్య కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రజాసంఘాల డిమాండ్**

**జనగామ జూన్ 9 (డిడి 9వార్త ) బ్యూరో**

బషీరాబాద్ మండలం జీవంగి గ్రామానికి చెందిన తలారి హరికృష్ణ ముదిరాజ్ అనుమానాస్పద మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ముదిరాజ్ సంఘం, దళిత, మైనార్టీ, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తాండూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఏప్రిల్ 29న పని నిమిత్తం రుద్రారం గ్రామానికి వెళ్లిన హరికృష్ణ అదే రోజు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారని తెలిపారు. ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ దర్యాప్తు ఆశించిన స్థాయిలో సాగలేదని ఆరోపించారు. కేసులో అన్ని కోణాల్లో విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే బీసీలపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.